

# కనికరముతో చేరుకొనుడి

**రక్షకుని యొక్క కనికరముగల మాదిరిని మీరు అనుసరించినప్పుడు, మీరు ఇతరుల జీవితాలలో ప్రత్యేకత కలిగించగలరని మీరు తెలుసుకుంటారు.**

ఇతరుల మనోవేదన గూర్చి అవగాహన కలిగి, ఆ భారమును తగ్గించడానికి, లేక, దానికి ఉపశమనం కలిగించడానికి కలుగునటువంటి కోరికయే కనికరము. రక్షకుని వెంబడించుటకు చేసిన నిబంధన: "మనము ఒకరి భారములు ఒకరు భరించుటకు," చేసిన కనికరము యొక్క నిబంధన (మోషైయ 18:8). ఇతరులను కావలికాయు పని, ప్రభువు మాదిరిగా పరిచర్య చేయుటకు మనకు ఒక అవకాశము: అందులో "కనికరము ప్రత్యేకత నిస్తుంది". (యూదా 1:22). "ఒకరియందొకరు కరుణావాత్సల్యములు కనబరచుకొనుడి," అని ప్రభువు ఆజ్ఞాపించెను (జెకర్యా 7:9).

### రక్షకుని యొక్క కనికరము

రక్షకుని యొక్క  పరిచర్యలో కనికరము ఒక ప్రేరణ శక్తి. (ప్రక్కన చూడండి: " కనికరముగల రక్షకుడు"). తోటి మనిషి పట్ల కనికరముతో ఆయన లెక్కలేనన్ని సందర్భాలలో తన చుట్టూ నున్నవారిని ఆదుకున్నాడు. ప్రజల యొక్క అవసరాలను, ఆశలను గుర్తించి ఆయన వారిని దీవించెను, మరియు వారికి అవసరమైన విధానములో వారికి బోధించెను. మన శ్రమలనుండి మనలను పైకి లేవనెత్తుటకు రక్షకునికి గల కోరిక, ఆయన యొక్క కనికరమును మహోన్నత స్థాయికి నడిపించింది: అదే మానవాళి పాపములను, మరియు శ్రమలను పరిహరించిన ఆయనయొక్క ప్రాయశ్చిత్త బలి.

ప్రజల అవసరాలకు స్పందించగల ఆయన వంటి సామర్థ్యము కొరకు, సేవచేయునపుడు మనమును కృషిచేయగలము. మనము నీతిగా జీవిస్తూ ఆత్మ యొక్క ప్రేరేపణలను ఆలకించినప్పుడు, మనము అర్థవంతమైన విధానంలో ఇతరులయొద్దకు చేరుకొనుటకు ప్రేరేపించబడతాము.

### కనికరము యొక్క మన నిబంధన

పరమ తండ్రి తన బిడ్డలు కనికరము కలిగియుండవలెనని కోరుచున్నాడు (1 కొరింథీయులకు 12:25 –27 చూడుము). నిజమైన శిష్యులము అగుటకు, మనము కనికరమును పెంపొందించుకొని, ఇతరులకు ముఖ్యంగా అవసరతలో ఉన్నవారికి, కనికరమును చూపవలెను. (సి&ని 52:40). మన బాప్తీస్మపు నిబంధన ద్వారా యేసు క్రీస్తు యొక్క నామమును ధరించిన మనము కనికరమును అభ్యసించుటకు సమ్మతించుచున్నామని సాక్ష్యమిచ్చుచున్నాము. మనకు వరప్రసాదమైన పరిశుద్ధాత్మ ఆవిధంగా చేయుటకు మనకు సహాయము చేయునని ప్రథమ అధ్యక్షత్వములోని రెండవ సలహాదారుడైన అధ్యక్షుడు హెన్రీ బి. ఐరింగ్ ఉపదేశిస్తున్నారు: "మీరు యేసు క్రీస్తు సంఘములో నిబంధన సభ్యులు....

"అందుచేతనే, వేదన, బాధల భారము మోయుచు ముందుకు

సాగుటకు ప్రయాసపడుతున్న వ్యక్తులకు సహాయపడవలెనను కోరిక మీలో కలిగియున్నది. వారి భారములు తేలిక చేయుటకు మరియు వారిని ఓదార్చుటకు మీరు సహాయపడగలరని ప్రభువునకు మీరు వాగ్దానము చేసియున్నారు. పరిశుద్ధాత్మ యొక్క వరమును మీరు పొందినప్పుడు వారి భారములు తేలిక చేయుటకు, మరియు సహాయపడుటకు మీరు శక్తి పొందియున్నారు."[1]

ఉదాహరణకు, రష్యాలో ఒక సోదరి యొక్క కష్టతరమైన కుటుంబ పరిస్థితి వలన, ఆమె సంవత్సరంపైగా సంఘ సమావేశములకు హాజరుకాలేదు. ఆ బ్రాంచిలోని మరొక సోదరి కనికరముతో ఆమెను చేరుకున్నది, ప్రతి ఆదివారం ఆమెకు ఫోను చేసి సంఘ సమావేశములలోని ప్రసంగాలు, పాఠాలు, మిషన్ పిలుపులు, పుట్టిన పసిపిల్లలు, మొదలైన సంఘ సమాచారం ఆమెకు తెలియచేస్తుండేది. ఇంటిలోనే బంధీ ఐన ఆ సోదరి తన కుటుంబము యొక్క సమస్య చివరికి పరిష్కరించబడినప్పుడు, సంఘ సమావేశాములకు తిరిగి హాజరైనప్పుడు ఆమె స్నేహితురాలి యొక్క స్నేహపూర్వకమైన ఫోను పలకరింపుల మూలమున, తాను సంఘములో కొనసాగుచున్నట్లు గా భావన కలిగింది.

**గమనిక**

1.హెన్రీ బి. ఐరింగ్, "ఆదరణ కర్త", లియహోన, మే 2015, 18.

## కనికరము పెంపొందించుకొనుటకు నాలుగు సూచనలు

మన స్వంత శ్రమలను మనము అనుభవించిన తరువాత తరచుగా కనికరము హెచ్చింపబడును. కనికరము పెంపొందించుకొనుటకు ఈరోజు మీరు చేయగలవి కొన్ని ఉన్నాయి. ఈ నాలుగు సూత్రములను మీరు అన్వయించగల విధానాలను ఆలోచించండి.

**ప్రార్థించుము.** మీరు పరమ తండ్రికి విజ్ఞప్తి చేయునప్పుడు, ఆయన మీ హృదయమును తెరచును, మరియు "ఇతరుల యొక్క నిత్య సంక్షేమము, సంతోషము కొరకు మీలో కలిగిన నిజమైన శ్రద్ధ యొక్క అనుభూతిని మీరు పొందుదురు. (*Preach My Gospel: A Guide to Missionary Service* [2004], 118; మొరోనై 7:48 కూడా చూడుము

**సాధన చేయుము.** ఆలకించుట, అర్థం చేసుకొనుట ద్వారా మీరు కనికరము చూపగలరు. ఇతరుల పరిస్థితిని మీకు అన్వఇంచుకోవలెను. మరియు వారి మనోభావాలను పరిగణించ వలెను. పరిస్థితులకు, మరియు సమయానికి తగినట్లుగా, వారి బాధలు, శ్రమలు, లేక ఇబ్బందులను తొలగించుటకు సహాయమును అందించవలెను.

**ప్రేరణలను అనుసరించు.** కనికరము చూపు విధానం మనము స్వయంగా గ్రహించలేకపోయినను ప్రభువు మనకు బయల్పరచును. ఇతరులకు సహాయపడుటకు పరిశుద్ధాత్మమిమ్మును ప్రేరేపించినప్పుడు, సందేహించక సహాయము చేయుడు.

**ఒక వ్యక్తిగత స్నేహితునిగా ఉండుము.** కనికరము చూపుట జనుల యొక్క జీవితములందు నిజమైన ఆసక్తిని చూపినంత సాధారణమైనది కావచ్చు. సరిగా వినుట నేర్చుకొనుము (see "Ministering Principles: Five Things Good Listeners Do," *Liahona,* June 2018, 6–9). వారి కొరకు మీ ప్రేమ వృద్ధి చెందును, మరియు ఆ ప్రేమను చూపుటకు విధానములను గుర్తించుట సులభమైనది.

## కనికరముగల రక్షకుడు

యేసు క్రీస్తు యొక్క పరిచర్యయందు, ఆయన యొక్క కనికరము ఆయన చుట్టూ ఉన్నవారిని స్వస్థపరచుటకు, దీవించుటకు, మరియు బోధించుటకు, ఆయనను ఎలా నడిపించిందో చూచుటకు ఈ లేఖనాలలో కొన్నిటిని అధ్యయనము చేయుటకు పరిగణించుము: మత్తయి 9:35–38; 14:14; 18:27, 33; 20:30–34; మార్కు 1: 40–42; 5:19; 6:30–42; 9:22; లూకా 7:13; 10:33; 15:20.

ఒకరినొకరు సంరక్షించుట నేర్చుకొనుటకు సహాయపడుటకు పరిచర్య సూత్రములు ఉద్దేశించబడినవి – ఒక సందేశమువలే పంచుకొనుటకు మాత్రమే కాదు. మనము సేవ చేయువారిని గూర్చి మనము తెలుసుకొనినప్పుడు, మన యొక్క సంరక్షణ మరియు కనికరమునకు అదనంగా వారికి ఎటువంటి సందేశం అవసరమో అందించుటకు మనలను పరిశుద్ధాత్మ ప్రేరేపించును.

© 2018 by All rights reserved. Printed in USA. English approval: 6/17. Translation approval: 6/17. Translation of Ministering Principles, July 2018. Telugu. 15050 421